ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.02.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 700 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు ఉద్యోగులకు చెల్లిస్తున్నదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
2. బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.
4. బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.

**బకాయిలు-ఉపముఖ్యమంత్రి ప్రకటన**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల ఒకటవ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్టు ఆర్థిక శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి నెల 700 కోట్ల రూపాయలు ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నట్టు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా వెల్లడించారు. 2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం 40 వేల 154 కోట్ల రూపాయల విలువైన బిల్లులను పెండింగ్ లో ఉంచిందన్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద ఇప్పటివరకు ప్రభుత్వం 17 వందల 52 కోట్లు చెల్లించిందని, ఇంకా 6 వేల 244 కోట్ల చెల్లించాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమాను

అమలు చేస్తున్నామని  విక్రమార్క తెలిపారు. గృహ జ్యోతి పథకం అమలుకు విద్యుత్ శాఖకు ఇప్పటి వరకు 3 వేల 593 కోట్ల రూపాయలు చెల్లించనట్టు తెలిపారు.

(సౌండ్ బైట్ భట్టి విక్రమార్క)

(ఎంఎస్ఎల్)

**పొన్నం-బీసీ**

బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొత్తగా 8 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని శాసన మండలిలో వెల్లడించారు. వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించామని , బీసీల అభ్యున్నతి కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించామని చెప్పారు. బీసీ కులాల వృత్తి నైపుణ్యాలను పెంచి , కుల వృత్తులను కాపాడుతామని చెప్పారు.

(ఎంఎస్ఎల్)

**సేంద్రీయ వ్యవసాయం-తుమ్మల**

రాష్ట్రంలో  సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రసాయన రహిత వ్యవసాయం చేసేలా రైతుల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. 400 క్లస్టర్లలో ప్రక్రుతి వ్యవసాయం చేస్తున్నట్టు పేర్కొన్నారు.  పంట నష్టపోయిన రైతులకు పరిహారంగా వారి ఖాతాల్లో  95 కోట్ల రూపాయల జమ చేసినట్టుగా చెప్పారు.  గత అక్టోబర్ లో కురిసిన వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు త్వరలోనే పరిహారం చెల్లిస్తామని తెలిపారు.

( ఎంఎస్ఎల్)

టెంపుల్ టూరిజం-కొండా సురేఖ

బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివ్రుద్ధి చేస్తామని దేవాదాయ శశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.  రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివ్రుద్ధి చేస్తామని చెప్పారు. ఇందుకు అధికారాలను వికేంద్రీకరణ చేసినట్టు తెలిపారు. కొండగట్టు

ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కోసం 356 కోట్ల రూపాపాయలతో మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్టు శాసన మండలిలో వెల్లడించారు.

(ఎంఎస్ఎల్)

మూసీ - సిఎమ్

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో చేపడతామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండేళ్లలోపే గోదావరి నీళ్లను గండిపేటకు చేర్చనున్నట్లు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన మొదటిదశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక సంక్రాంతి నాటికి సిద్ధమవుతుందని , ప్రాజెక్టు వ్యయంపై స్పష్టత వస్తుందని శాసనసభకు వివరించారు. ఈ రోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ప్రాజెక్టు మొదటి దశకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు 4 వేల కోట్ల రూపాయలకు పైగా రుణం అందించేందుకు సమ్మతించిందని పేర్కొన్నారు. కాగా సభలో తమకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసన సభ నుంచి వాకౌట్ చేశారు. అసెంబ్లీ ఎదుగురుగా ఉన్న గన్ పార్క్ వద్ద నిరసన చేపట్టారు.

(ఎమ్.ఎస్.ఎల్)

**YEAR ENDER – TECHNOLOGY:**

2025లో భారతదేశం తన శాస్త్రీయ , సాంకేతిక ప్రయాణంలో ఒక కీలక మలుపును నమోదు చేసింది. సాంకేతికతను స్వీకరించే దశ నుంచి సాంకేతికతను సృష్టించే దిశగా దేశం ముందడుగు వేసింది. దీనికి భారీ స్థాయి పెట్టుబడులు , సంస్థాగత సంస్కరణలు బలం చేకూర్చాయి. ఈ సంవత్సరం కృత్రిమ మేధస్సు ( AI) రంగంలో ప్రధాన పురోగతులు చోటు చేసుకున్నాయి. ఇండియా AI మిషన్ కింద , నైతికతతో కూడిన , మానవ కేంద్రిత AI వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయలకు పైగా నిధులను కేటాయించింది. తాజాగా స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ విడుదల చేసిన 2025 గ్లోబల్ AI వైబ్రెన్సీ

ర్యాంకింగ్స్‌లో భారత్ మూడో స్థానానికి చేరుకుంది. 2025లో సెమీకండక్టర్లు, అధునాతన తయారీ రంగాల్లోనూ కీలక పురోగతి కనిపించింది. గత సంవత్సరం నోయిడా, బెంగళూరులో 3-నానోమీటర్ చిప్ డిజైన్ ప్రత్యేకంగా జరిపే రెండు కేంద్రాలను భారత్ ప్రారంభించింది. దీంతో ప్రపంచ స్థాయి హై-ఎండ్ చిప్ ఎకోసిస్టమ్‌లో దేశం తన స్థానం పదిలం చేసుకుంది. అలాగే గత ఏడాది సెప్టెంబర్‌లో సెమికాన్ ఇండియా 2025 సదస్సులో, మన దేశంలోనే అభివృద్ధి చేసిన తొలి విక్రమ్ 32-బిట్ చిప్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అందించారు. ఈ సంవత్సరం అంతరిక్షం, వ్యూహాత్మక సాంకేతిక రంగాల్లోనూ ముఖ్యమైన మైలురాళ్లు నమోదయ్యాయి. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక భూసమీక్ష రాడార్ ఉపగ్రహమైన నిసార్ (NISAR) విజయవంతమైన ప్రయోగం, భారత్–అమెరికా మధ్య చారిత్రాత్మక సహకారానికి నిదర్శనంగా నిలిచింది. అదేవిధంగా గత నెల హైదరాబాద్‌లో స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ కొత్త 'ఇన్ఫినిటీ క్యాంపస్'ను ప్రధానమంత్రి ప్రారంభించగా, సంస్థ రూపొందించిన తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్–ఐ'ను కూడా ఆవిష్కరించారు.

**బైట్: ప్రధాని నరేంద్ర మోదీ**

ఇదిలా ఉండగా, 2025లో అణుశక్తి, శాస్త్రీయ పాలన రంగాల్లో నిర్మాణాత్మక సంస్కరణలు కూడా చోటు చేసుకున్నాయి. సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (SHANTI)గా నామకరణం చేసిన అటామిక్ ఎనర్జీ బిల్–2025ను గత సంవత్సరం కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ నిర్ణయంతో అణుశక్తి రంగంలో తొలిసారిగా ప్రైవేట్ రంగానికి అవకాశం లభించింది. ఈ సమస్త పరిణామాలు కలసి, 2025ను సాంకేతిక స్వయంప్రతిపత్తి ఒక స్థిరమైన జాతీయ సామర్థ్యంగా మారిన సంవత్సరంగా నిలిపాయి. ఇది వికసిత్ భారత్ 2047 దృష్టికి అనుగుణంగా దేశాన్ని ముందుకు నడిపిస్తోంది.

NSD

**వీబీ జీ రామ్ జీ పథకం-మహబూబ్ నగర్**

కేంద్రం ప్రభుత్వ వీబీ జీ రామ్ జీ పథకంపై మహబూబ్ నగర్ జిల్లా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పని దినాలను 100 రోజుల నుంచి 125 దినాలకు పెంచడం.. ఆర్థికంగా ఆదుకుంటుందని మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన లబ్ధిదారు శ్రీనివాస్ ఆకాశవాణితో చెప్పారు.

**(సౌండ్ బైట్ శ్రీనివాస్)**

(పీటీసీ, మహబూబ్ నగర్)

**రక్తదానం-దత్తాత్రేయ**

రక్తదానం ప్రాణదానంతో సమానమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. హైదరాబాద్ తార్నాకలోని వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నారపురాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, నాయకురాలు కె. మాధవి లతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో రక్తదానంపై అవగాహన పెరగాలని , యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

(పీటీసీ, హైదరాబాద్)

**మేడారం - ఐజీ**

రాబోయే మేడారం మహా జాతరను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసులు సిబ్బంది కృషి చేయాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈరోజు సమ్మక్క , సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మహా జాతరకు విచ్చేసే లక్షలాది మందికి తగ్గట్టుగా పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.

(PTC Mulugu Dist)

**జగిత్యాల -ఎస్పీ**

ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసుల కృషి అభినందనీయమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు గాను జిల్లాకు చెందిన 15 మంది అధికారులకు , సిబ్బందికి ప్రతిష్ఠాత్మక సేవా పతకాలు లభించాయని తెలిపారు. మామిడిపల్లి శ్రీనివాస్ , హరి చంద్ర సురేష్ ఉత్తమ సేవా పతకాలకు ఎంపిక కాగా , మిగిలిన వారు సేవా పతకాలకు ఎంపికయ్యారు. వారిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పిటిసి, జగిత్యాల

**నాగర్ కర్నూల్ - కలెక్టర్**

నాగర్ కర్నూల్ జిల్లాలో విద్య , వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పదో తరగతిలో 100 శాతం ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలను మెరుగుపరిచామని , ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూస్తామన్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**సిరిసిల్ల జిల్లాలో-76 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు**

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే తెలిపారు. భారీ బందోబస్తు మధ్య నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 76 మందిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**సిరిసిల్ల- గ్రామీణాభివృద్ధి అధికారి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- DRDO అధికారిగా జడ్పీ డిప్యూటీ సీఈవో గీత అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శేషాద్రి తిరిగి తన మాతృ సంస్థకు వెళ్లడంతో ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ గీతకు ఈ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్  - గద్వాల**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువును మార్చి 31 వరకు పొడిగించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి నిషిత తెలిపారు. జిల్లాలోని ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల వివరాలను డిజిటల్ కీ ద్వారా నమోదు చేసి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

పిటిసి, గద్వాల

సంగారెడ్డి ఓటర్ల జాబితా

మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితాను కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. మొత్తంగా 83 వేల 948 ఓటర్లు ఉన్నట్టు తెలిపారు.ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5వ తేదీలోపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పిటిసి, సంగారెడ్డి

**వనిత టీ స్టాల్స్ -జనగామ**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం , సబ్

రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన 'వనిత టీ స్టాళ్లను' ఈ రోజు  ప్రారంభించారు.

పిటిసి, జనగాం

కొత్తగూడెం- దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహకం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అర్హులైన దివ్యాంగులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా సూచించారు.వ్యాంగులను వివాహం చేసుకున్న వారికి అందే వివాహ ప్రోత్సాహక బహుమతి   , అలాగే ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ ఉప కార వేతనాల  కోసం          tgepass.cgg.gov.in  వెబ్ సైట్ లె   దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

ఖమ్మం - యూరియా

సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. ఈ రోజు కొణిజర్ల మండలం సహకార పరపతి సంఘం కార్యాలయంలో యూరియా కొనుగోలు ప్రక్రియను  పరిశీలించారు.

(పీటీసీ, ఖమ్మం)

సీఎం రేవంత్ రెడ్డి- వనపర్తి ఎమ్మెల్యే

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ రోజు హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. నియోజకవర్గ ప్రగతికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి  హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పిటిసి, వనపర్తి